క్లుప్తంగా

ఉగాది శుభాకాంక్షలు

రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్ : షడ్రుతువులు షడ్రుచుల సమాహారమే ఉగాదని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షడ్రుతువులు, షడ్రుచులతో సకల శుభాలు కలుగజేసేది ఉగాది పండుగ అన్నారు. చరిత్ర ప్రకారం బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించినది, శాలివాహన శకం ప్రారంభం అయినది, శ్రీ మహావిష్ణువు మత్స్యావతారం ధరించింది, ధర్మరాజు కిరీటధారణ చేసినది, శ్రీరామ చంద్రుడికి పట్టాభిషేకం జరిగింది ఉగాది రోజేనని చెప్పారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా సంతోషంగా ఉగాది పర్వదాన్ని జరుపుకోవాలని కోరారు. శ్రీక్రోధి నామ సంవత్సరం అన్నమయ్య జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట


ఉత్తమ జిల్లా చైర్మన్, రీజియన్ చైర్మన్‌లు పోతుగుంట, అబ్దుల్లాలు

రాజంపేట రూరల్ : లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట సభ్యులకు అవార్డుల పంట పండినట్లు జిల్లా చైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు తెలియజేశారు. స్థానిక కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి క్లబ్ సాధించిన అవార్డు వివరాలను వెల్లడించారు. జిల్లా పరిధిలో ఉత్తమ జిల్లా చైర్మన్‌గా పోతుగుంట రమేష్‌నాయుడు, ఉత్తమ రీజనల్ చైర్మన్‌గా షేక్ అబ్దుల్లా, ఉత్తమ ప్రెసిడెంటుగా వై.సుబ్రమణ్యం రాజులు అవార్డులు దక్కించుకున్నారని తెలిపారు. లయన్స్ క్లబ్ ఉత్తమ సేవలు అందించడంలో ముందుంటుందని కొనియాడారు. ఆదివారం రాత్రి ప్రొద్దుటూరులో జరిగిన సభలో లయన్ డిస్ట్రిక్ట్ 316జె గవర్నర్ చంద్రప్రకాష్ రావు అవార్డులు అందజేసినట్లు తెలిపారు.

పార్టీ మారే ప్రసక్తే లేదు


ఉప్పరపల్లి సర్పంచ్ మేరువ బాలాజీ

సిద్దవటం : తాను పార్టీ మారే ప్రసక్తే లేదని వైఎస్‌ఆర్‌సీపీలోనే కొనసాగుతానని ఉప్పరపల్లి సర్పంచ్ మేరువ బాలాజీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ కొన్ని దిన పత్రికలు తాను పార్టీ మారుతున్నట్లు వార్తలు రాయడాన్ని ఖండించారు. నిజనిజాలు తెలుసుకొని వార్తలు రాయాలని తెలియజేశారు. తాను వైఎస్‌ఆర్‌సీపీలోనే ఉన్నానని వైఎస్‌ఆర్‌సీపీ రాజంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిల విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని బాలాజీ పేర్కొన్నారు.

పరామర్శ


కార్యకర్తను పరామర్శిస్తున్న రమేష్‌కుమార్‌రెడ్డి

గాలివీడు : లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి సోమవారం మండలంలోని చీమలచెరువులో మైనార్టీ కార్యకర్త నూరుసాబ్, చెంద్రాయుడులను పరామర్శించారు. నూరుసాబ్ కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతుండటం, చెంద్రాయుడు చెయ్యి విరగడంతో చికిత్స తీసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. దీంతో వారిని కలిసి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు


గ్రామాలలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

వీరబల్లి (రాయచోటి టౌన్) : ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వీరబల్లె ఎస్ఐ చంద్రమోహన్ హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని పుత్తవాండ్లపల్లె, వంగిమళ్ల, కొత్తపల్లె, రూకావాండ్లపల్లె, ఉప్పరపల్లె, వంగిమళ్ల గ్రామాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరూ సహకరించాలని చెప్పారు. ఎవరి ఓటు వారు వేసుకోవాలన్నారు. అలాగే ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదన్నారు.

వాహనాల తనిఖీ

సంబేపల్లె : ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సంబేపల్లె ఎస్ఐ రామకృష్ణ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రూ. 50 వేలకు మించి నగదును తీసుకువెళ్లరాదని, తప్పని పరిస్థితులలో అధిక మొత్తంలో నగదు తీసుకెళ్లే సమయంలో అధికారుల వద్ద అంగీకారం తీసుకోవాలన్నారు. అనంతరం పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఎన్నికల హోరు.. ప్రచార జోరు

- అన్ని రంగాల్లో ముస్లింలకు అగ్రతాంబులం
- మండల కేంద్రంలో ఇంటింటా గడికోటకు ఆత్మీయ స్వాగతాలు
- సంక్షేమం వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి


ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెం : జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చిన్నమండెంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి భారీగా వెంట నడిచిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సందోహం మధ్య ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో తొలుత పీర్లమకాన్‌లో ప్రత్యేక పూజలు చేయించారు. చౌడకుంట, దర్గా కాలనీ, మోతీనగర్, మెయిన్‌బజార్, సంత బజార్, అరబ్‌స్ట్రీట్, స్టేట్ బ్యాంకు, కుమ్మరవీధి, సినిమా హాల్ వీధి, మాలపల్లె, ప్రభుత్వాసుపత్రి ఏరియా, బీసీ కాలనీ, మెయిన్ రోడ్డు, బలిజపల్లెలలో ఇంటింటా శ్రీకాంత్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను ఆదరించి, ఆశీర్వదించాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి, వేయించాలని కోరారు. అనంతరం గ్రామంలోని మైనార్టీ సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలను శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

ముస్లింల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం కృషి

ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలకు మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీలు ఇంటింటా ఆత్మీయ స్వాగతాలు పలికారు. ఈ సందర్భంగా మైనార్టీలు మాట్లాడుతూ నాడు స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని, నేడు సీఎం జగన్ మైనార్టీల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నారన్నారు. ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తించారని, ప్రభుత్వ, నామినేటెడ్ పదవుల్లో ఊహించని విధంగా మైనార్టీలకు అగ్రతాంబూలం ఇచ్చారని నాయకులకు తెలియజేశారు. మౌజం, ఇమామ్‌ల సంక్షేమానికి సీఎం జగన్ కృషి చేశారని చెప్పారు. వైఎస్ కుటుంబానికి తాము అండగా ఉంటామని ఆ ప్రాంతల మైనార్టీలు స్పష్టం చేశారు.

రూ.50 కోట్లతో సంక్షేమాభివృద్ధి పథకాలు

ఒక్క చిన్నమండెం మండల కేంద్రంలోనే వివిధ సంక్షేమాభివృద్ధి పథకాలతో రూ.50 కోట్ల మేర లబ్ధి చేకూర్చామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రచారంలో గ్రామస్తులకు చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తమకు అందాయని, తమ సొంతింటి కలలను సీఎం జగన్ నెరవేర్చారని చిన్నమండెం గ్రామ ప్రజలు నాయకులకు తెలియజేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అంతకుముందు మహిళలు కర్పూర హారతులు పట్టగా, ప్రజలు గజమాలలు వేసి శ్రీకాంత్‌రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రచారంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఏజాజ్ అలీఖాన్, సర్పంచ్ నజీర్‌అహమ్మద్, ఎంపీటీసీ రమేష్, మాజీ సర్పంచ్ సలీం, సీనియర్ నాయకులు షారుల్లా, కో-ఆప్షన్ సభ్యుడు గౌస్‌సాబ్, ఉప సర్పంచ్ సుదర్శన్, మండల జేసీఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, యహియాఖాన్, జహీర్, బుర్హాన్‌ఖాన్, సాదిక్, ఖదీర్, జాబీద్, ఫయాజ్‌హుస్సేన్, మహమ్మద్‌బాషా, ఐస్ ఖాన్, సుగతుల్లా, నిస్సార్, మైనుద్దీన్, మున్నా, సర్పంచులు లోకేశ్వరరెడ్డి ముసల్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, ఆఫ్రోజ్, దామోదర్, జగన్నాథరెడ్డి, ఎంపీటీసీలు వెంకటప్పనాయుడు, శ్యామ్, మాజీ సర్పంచ్ అమ్మాజీ, వైఎస్సార్‌సీపీ నాయకులు రంగారెడ్డి, ధనుంజయరెడ్డి, జేసీబీ శేఖర్, యాసిన్, అన్సర్, చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, అబ్రు, సుబ్రమణ్యం, డీలర్ రమణ, జయశంకర్‌రెడ్డి, సుధాకర్, ప్రతాప్‌రెడ్డి, శ్రీను, బుడ్డ నాగేశ్వరరెడ్డి, దేవేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వృద్ధుడిని ఆప్యాయంగా పలుకరిస్తున్న గడికోట

ఇఫ్తార్ పుణ్యకార్యం


ఇఫ్తార్ విందులో భోజనం వడ్డిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి అర్బన్ : ఇఫ్తార్ పుణ్యకార్యం అని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం పాత రాయచోటిలోని 32, 33 వార్డు కౌన్సిలర్లు గువ్వల లక్ష్మీదేవి, నేలపాటి జ్యోత్స్న, వైఎస్‌ఆర్‌సీపీ నేతలు నేలపాటి అన్నయ్య, గువ్వల బుజ్జి బాబుల ఆధ్వర్యంలో మదీనతుల్లా మసీదు లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషాలతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలు చేశారు. ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలంటూ ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్‌ఖాన్, వైఎస్‌ఆర్‌సీపీ నేతలు షబ్బీర్, సుగవాసి శ్యామ్, విజయభాస్కర్, కొత్తిమీర ప్రసాద్, రవిరాజు, ఫిరోజ్, గోపాల్ రెడ్డి, కొత్తపల్లె ఇంతియాజ్, విక్కీ దేవేంద్ర, అజ్మతుల్లాఖాన్, అశోక్, హజరత్ ఖాదర్‌వలీ, జగన్‌రెడ్డి, రెడ్డి ఆంజనేయులు, ఈశ్వరయ్య, శివాజీ, గువ్వల నాగేశ్వరరావు, జాఫర్ హుస్సేన్, సాదిక్ పాల్గొన్నారు.

వంద శాతం పోలింగే లక్ష్యం


ఓటరు అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్న దృశ్యం

రాజంపేట : రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి పాతబస్టాండ్ కూడలి వరకు అంగన్‌వాడీ టీచర్లు, డ్వాక్రా, సచివాలయం సిబ్బందితో ఓటరు అవగాహన ర్యాలీని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ(ఆర్ఓ) మోహన్‌రావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావాలన్నారు. ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, అలాగే ప్రజలకు ఓటుహక్కు వినియోగం గురించి అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ ఎన్నికల్లో వంద శాతం ఓటింగే లక్ష్యమన్నారు. ప్రజాస్వామ్య పటిష్టత ఓటు ద్వారానే సాధ్యమన్నారు. అనంతరం పాత బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించి వచ్చే ఎన్నికలలో నిష్పక్షపాతంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రాజంపేట డీఎస్పీ చైతన్య, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎస్‌వీఈఈపీ నోడల్ అధికారి డి.శ్రీనివాసులు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి


ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ ఓబయ్య

సిద్దవటం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాధవరం 1,2,3 వార్డుల సర్పంచ్ చేపూరి ఓబయ్య తెలిపారు. సిద్దవటం మండలంలోని మాధవరం 1,2,3 వార్డుల గ్రామ పంచాయతీలో సోమవారం గడప గడపకు తిరుగుతూ ఎన్నికల కరపత్రాలను అందిస్తూ రాజంపేట నియోజకవర్గం వైఎస్‌ఆర్‌సీపీ అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. ఈ సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు చేపూరి నరసింహారావు, యానాది, పుత్తా శ్రీనివాసులు, చేపూరి శ్రీరాములు, గౌడా రామయ్య, మాడా సుబ్బారావు, చేపూరి పురుషోత్తం, శేషాచలం, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

నల్లగంగమ్మ సన్నిధిలో 'ఐసీఐసీఐ' అధికారులు


నల్లగంగమ్మ సన్నిధిలో ఫౌండేషన్ అధికారులు

సంబేపల్లె : మండల కేంద్రంలో వెలసిన దేవరరాయి నల్లగంగమ్మను సోమవారం ఐసీఐసీఐ ఫౌండేషన్ ఏపీ జోనల్ హెడ్ రజనీకాంత్, ప్రాజెక్టు మేనేజర్ శిరీషా, డెవలప్‌మెంట్ అధికారిణి రాజేశ్వరి, అన్నమయ్య జిల్లా డెవలప్‌మెంట్ అధికారి రామాంజనేయరెడ్డిల బృందం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందించి దుశ్శాలువాలతో సత్కరించారు. దాతల సహకారంతో ఆలయ కమిటీ, భక్త బృందం మొక్కలను నాటి, సంరక్షిస్తూ చెట్లను పెంచడంపై వారు ఆనందం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. అలాగే పది బయోటాయిలెట్లను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం, ప్రహరీగోడ, సెప్టిక్ ట్యాంట్ల నిర్మాణాలను చేపట్టడంపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అంచల రామచంద్ర, ఆర్ఎంపీ వీరశంకర్, డీలర్ సుధీర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు నగదు పంపిణీ


నగదును అందజేస్తున్న డీఎస్పీ మహబూబ్‌బాషా

రాయచోటి అర్బన్ : రంజాన్ పండుగను పురస్కరించుకుని నిరుపేద విద్యార్థులకు పట్టణానికి చెందిన ఆజాద్ ఎడ్యుకేషనల్, మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నగదు పంపిణీ కార్యక్రమం జరిగింది. పట్టణంలోని మార్కెట్ మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి పండుగ ఖర్చుల నిమిత్తం రూ. 500 చొప్పున పంపిణీ రాయచోటి డీఎస్పీ మహబూబ్‌బాషా చేతులమీదుగా పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మహబూబ్‌బాషా మాట్లాడుతూ పేద విద్యార్థులంతా సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకోవాలనే సదుద్దేశంతో ఆజాద్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు పెద్దమనస్సుతో నగదును పంపిణీ చేయడం ప్రశంసనీయం అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తోటివారికి తమకు చేతనైన సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ హమీద్ ఉర్ రహిమాన్, ఉపాధ్యక్షుడు మహమ్మద్‌అలీ, ప్రధాన కార్యదర్శి సబాతుర్ రహిమాన్, కార్యదర్శి జాఫరుద్దీన్, కోశాధికారి మహిబుల్లా, దాత పఠాన్ రియాజ్‌తోపాటు పలువురు ఉర్దూ ఉపాధ్యాయులు, పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

పల్లె నిద్రలో ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు


గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ పురుషోత్తంరాజు

సిద్దవటం : రానున్న సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎలాంటి ఘర్షణలకు పాల్పడకుండా ప్రశాంత ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం దిగువపేట గాంధీవీధిలో సోమవారం రాత్రి ఆయన పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ఎవరి ఓటు వారు వేసుకొని వారి గృహాలకు వెళ్లాలన్నారు. అలాకాకుండా గ్రామాల్లో ఒకరిపై మరొకరు ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య, జెడ్పీ హైస్కూల్ కమిటీ చైర్మన్ మునిస్వామి, స్థానిక ప్రజలు, మహిళలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన పైపులైన్‌కు మరమ్మతులు


మరమ్మతు పనులను పరిశీలిస్తున్న అధికారులు

రాయచోటి అర్బన్ : పట్టణానికి తాగునీటిని సరఫరా చేసే పైపులైన్ దెబ్బతినడంతో మున్సిపల్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో పట్టణవాసులకు తాగునీటి ఇబ్బందులు ఎదురుకాకుండా మున్సిపల్ కమిషనర్ వాసుబాబు ఆధ్వర్యంలో అధికారులు హుటాహుటిన ప్రధాన పైపులైన్‌కు మరమ్మతు జరిపారు. రాయచోటి పట్టణానికి తాగునీటిని సరఫరా చేసే వెలిగల్లు వాటర్ స్కీం ప్రధాన పైపులైన్ ఎగువ గొట్టివీడు రామాపురం వద్ద పగిలిపోయింది. ఫలితంగా ఆదివారం రాత్రి నుంచి పట్టణానికి నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు డీఈ సుధాకర్‌నాయక్, ఏఈ క్రిష్ణారెడ్డి, ఆర్ఐ మల్లికార్జునలు మరమ్మతులు చేయించారు. తాగునీటిని వృథా చేయరాదంటూ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి


అధికారులకు సూచనలు చేస్తున్న ఆర్డీఓ రంగాస్వామి

రాయచోటి టౌన్ : రాబోవు సార్వత్రిక ఎన్నికలు సజావుగా, సక్రమంగా నిర్వహించేందుకు ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వహించాలని ఎన్నికల అధికారులకు రిటర్నింగ్ (ఆర్డీఓ) అధికారి రంగాస్వామి సూచించారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు అధికారులకు వారికి కేటాయించిన విధులను తప్పక నిర్వహించాలన్నారు. కోడ్ ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణించి ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా


ఎంపీడీఓకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

చిన్నమండెం : మండల పరిధిలోని టి.చాకిబండ, కేశాపురం గ్రామ వలంటీర్లు ఎంపీడీఓ రామకృష్ణకు రాజీనామా పత్రాలను అందజేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించామన్నారు. ప్రజలకు సేవ చేస్తుంటే తమపై రాజకీయ పార్టీలు నిందలు వేస్తుండటంతో మనస్తాపం చెంది చిన్నమండెం మండలంలో మూకుమ్మడి రాజీనామాలకు చేస్తున్నట్టు వలంటీర్లు పేర్కొన్నారు. మండలంలోని టి.చాకిబండ, కేశాపురం గ్రామాల వలంటీర్లు తమ రాజీనామాల పత్రాలను ఎంపీడీఓ రామకృష్ణకు సమర్పించారు.

పాఠశాలలో ఉగాది సంబరాలు


ఉగాది పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ యువరాజు

ఓబులవారిపల్లె : స్థానిక శ్రీ రిషీ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో సోమవారం ఉగాది సంబరాలు పాఠశాల కరస్పాండెంట్ యువరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఉగాది పండుగ ఎంతో విశిష్టమైనదన్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సరం విద్యపరంగా విద్యార్థులకు మంచి జరగాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడి షడ్రుచుల సమ్మేళన గొప్పతనాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దామోదరవల్లి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శాశ్వత సమస్యలకు పరిష్కారం చూపాం

- అభివృద్ధి పనులు పూర్తయితే నియోజకవర్గ స్వరూపం మారనుంది
- మార్నింగ్ వాక్‌లో వాకర్స్‌తో ముచ్చటించిన ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు


వాకర్స్‌తో ముచ్చటిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు అర్బన్ : నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతానని, ప్రజలు దీవెనలను అందించాలని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. సోమవారం స్థానిక రెడ్‌వుడ్ పార్కులో వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేస్తూ పలు అంశాలపై ముచ్చటించారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో సెటిల్ ఆడారు. ఈ సందర్భంగా వారితో సమావేశమై మాట్లాడారు. కోడూరు పట్టణాన్ని ఇతర పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా శాశ్వత సమస్యలకు పరిష్కారాలు చూపుతూ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ముఖ్యంగా దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి, ప్రొటెక్షన్ వాల్ తదితర సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. కేవలం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకనే ఈ పనులు మొదలు పెట్టగలిగామని ఆయన పేర్కొన్నారు. రాబోయే రెండు, మూడు నెలల్లో నియోజకవర్గ స్వరూపమే మారుతుందన్నారు. పెనగలూరు, చిట్వేలికి తాగునీరు, సాగునీరు శాశ్వత పరిష్కారం చూపిన ఘనత మన ప్రభుత్వానికి చెందుతుందన్నారు. ఇంకా క్రీడలను ప్రోత్సహించడానికి, పార్కుల అభివృద్ధికి తప్పనిసరిగా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, అడ్వకేట్ సురేష్‌బాబు, ఉప సర్పంచ్ శివసాయి, సుధాకర్ రాజు, సీహెచ్ రమేష్, హరికృష్ణారెడ్డి, రాజేంద్ర, రాజగోపాల్, డాక్టర్ భాస్కర్ రాజు, అసోసియేషన్ ప్రెసిడెంట్ మధుసూదన్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రాజు, నాగేంద్రరాజు, చింతల రవిరెడ్డి, డాక్టర్ భాస్కర్‌రాజు, డాక్టర్ రత్నం, శ్రీనివాస్, రమేష్, మణి, అడ్వకేట్ మధుసూదన్, కనకాద్రి, నరసింహారెడ్డి, బాబు, మార్నింగ్ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

ఓబులవారిపల్లె : మండల పరిధిలోని చిన్నంపల్లి గ్రామంలో రామరాజు సతీమణి రుక్మిణమ్మ అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు వి.సాయికిషోర్ రెడ్డిలు సోమవారం ఉదయం రుక్మిణమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసరాజు, డీటీసీ డైరెక్టర్ సుధాకర్ రాజు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు పోలి పాపిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొమ్మూరు ఉమాశంకర్ రెడ్డి, మారే సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగజాతర

కేవీపల్లె : మండలంలోని గర్నిమిట్ట పంచాయతీ గర్నిమిట్టకస్పాలో గంగజాతర ఘనంగా నిర్వహించారు. గ్రామ నడివీధిలో గంగమ్మ అమ్మవారిని ప్రతిమ ఏర్పాటు చేశారు. గ్రామస్తులు మంగళవాయిద్యాలు, బళ్లారి డ్రమ్స్‌తో పెద్ద ఎత్తున బోనాలు ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కుబడులు చెల్లించారు. గర్నిమిట్ట తోపాటు పరిసర గ్రామాల భక్తులు జాతరలో పాల్గొన్నారు. అలాగే గర్నిమిట్ట యల్లమ్మ ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

20 లీటర్ల సారా స్వాధీనం

నిమ్మనపల్లె : సారా విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సి.లోకేష్ రెడ్డి తెలిపారు. నిమ్మనపల్లె పంచాయతీ నాగులయ్యగారిపల్లెలో సారా విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. నాగులయ్య గారి పల్లెకు చెందిన ఈశ్వరమ్మ(40) సారా విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. ఆమె వద్ద నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితురాలి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది రాజేష్,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అసాంఘిక కార్యకలాపాలపై పటిష్ట నిఘా ఉంచామని తెలియజేశారు.